# ప్రభు రాత్రి బోజనము

## పాఠము 17

## ‘నా జీవితములో ప్రభు రాత్రి భోజనమునకు ఉన్న ప్రాముఖ్యత ఏమిటి?’

మనము ఆచరింపవలెనని దేవుడు మనకు ఏర్పరచిన నియమములలో ఒకటి ప్రభురాత్రి భోజనము. ఇప్పుడు మనకు చెందిన అనేక ఆత్మీయ సత్యములను ప్రభు రాత్రి భోజనము సూచించుచున్నది. మన రక్షణకు ఇది మూలము కాదు గాని, మనము మన ప్రభువైన యేసుక్రీస్తు మరణమును జ్ఞాపకము చేసికొనుటకు మూలమైయున్నది.

నూతన క్రైస్తవ విశ్వాసికి, బైబిలు ప్రభు రాత్రి భోజనమును గురించి ఏమి తెలియ జేయుచున్నదో పరిచయము చేయుట మరియు దాని ప్రాముఖ్యత మరియు ఏ దృక్పధముతో దానిని ఆచరించి ఉత్సహింపవలెనో తెలియజేయుట ఈ పాఠము యొక్క ముఖ్య ఉద్దేశ్యము.

### I

a) Iకొరింథి 11:26 లో ‘ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు’ అని వ్రాయబడియున్నది. ప్రభువైన యేసు క్రీస్తు మరణమును జ్ఞాపకము చేసికొనవలసియున్నది. లూకా సువార్త 22:19 ‘నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడి’ అని చెప్పుచున్నది. యేసుక్రీస్తు ప్రభువు మనకు ఏమి చేసియున్నాడో దానిని జ్ఞాపకము చేయుటకు నియమింప బడియున్నది.

1) విలువ పెట్టి కొనబడిన వారము. Iకొరింథి 6:20
2) ఆయన రక్తము ద్వారా నీతిమంతులముగా తీర్చబడినవారము. రోమ 5:9
3) దేవునితో సమాధాన పరుచబడిన వారము. రోమ 5:10
4) ఆయన అర్పణము చేత పరిశుద్దపరచ బడిన వారము హెబ్రి 10:10

b) Iకొరింథి 11:24 మనకొరకు ఆయన శరీరము విరుగగొట్టబడినది అని తెలియజేయుచున్నది. ఆయన మరణమును మాత్రమే గాక, ఆయన శ్రమలు యోబు గ్రంధమందు (బైబిలు నందు అతి ప్రాచీన గ్రంధము) మరియు పాత నిబంధనలో చాల గ్రంధములందు ప్రవచింపబడినవని మనము జ్ఞాపకము చేసికొనవలెను.

‘రొట్టె విరుచుట’ మనకొరకు విరువబడిన ఆయన శరీరమునకు సాదృస్యముగా ఉన్నది. అది మత్తయి 26:26 లో వివరింపబడినది.

1) యోబు 16:10-11

2) కీర్తనలు 22
3) యెషయా 53

c) ప్రభు రాత్రి భోజన సమయమున మనము త్రాగు పాత్ర, మన పాపములను కడిగి పవిత్రులనుగా చేసిన ఆ పరిశుద్ధ రక్తమునకు సాదృశ్యముగానున్నది. ఈ రక్తము మార్కు 14:24 ప్రకారము మన నిమిత్తము చిందించబడినది. రక్తము చిందింప బడవలసిన ఆవశ్యకత హెబ్రి 9:22 లో చెప్పబడినది.

## II

నేను నిజముగా ఆయన శరీరమును తినుచు ఆయన రక్తమును త్రాగుచున్నానా?
కొన్ని మతములు, ప్రభు రాత్రి భోజనములో పాలు పొందునప్పుడు, మనము నిజముగా ప్రభువు శరీరమును తిని, ఆయన రక్తమును త్రాగుచున్నామని చెప్పుచున్నది. కాని ఇటువంటి బోధ వాక్యానుసారమైనది కాదు.

a) యోహాను 6:53-63 లో ప్రభువు ఆయన శరీరమును తిని ఆయన రక్తమును త్రాగవలెనని చెప్పినపుడు ఆయన, ఇది అక్షరార్ధముగా కాదని స్పష్ఠము చేసినాడు. యోహాను 6:63 లో ఆయన చెప్పిన మాటలు 'ఆత్మ' గా యున్నవి. వారు ఆయనకు శారీరకముగా తినవలెనని కాదుగాని 'ఆత్మీయముగా' ఆయన జీవము, మరణములలో 'పాలు' పొందవలెనని కోరుచున్నాడు.
b) లేవి కాండము 17:11-12 నందు యూదులు రక్తమును త్రాగరాదని ఆజ్ఞ ఇవ్వబడినది. ఎందుకనగా రక్తమే శరీరమునకు ప్రాణము. అందు చేత యూదులు యోహాను 6:2 మరియు 60వ వచనములో చెప్పబడిన యేసుక్రీస్తు మాటలను అపార్ధము చేసికొని 'ఇది కఠినమైన మాట' అని చెప్పినారు. యేసుక్రీస్తు ప్రభువు చెప్పిన మాటను వారు అక్షరార్ధముగా భావించినారు. పాత నిబంధన బోధకు వ్యతిరేకముగా యేసు తమను ప్రేరేపించుచున్నాడని వారు తలంచినారు.
c) నర మాంస భక్షకులముగా ఉండాలని ప్రభువు కోరుచున్నాడా? ఆయన ఆవిధముగా బోధించినాడనుకొన్నచో, మనము ఆయన శరీరమును ఈ దినము ఏలాగు తినగలము. ఆయన మృతులలోనుండి తిరిగి లేచి, పునరుద్ధానుడై తండ్రి దగ్గరకు ఎక్కివెళ్ళినాడు. తినుటకు ఆయన శరీరము లేదు కదా?

## III

ప్రభు రాత్రి భోజనమునందు ఎవరు పాలు పొందవలెను?

ఎవరు ప్రభు రాత్రి భోజనమునందు పాలు పొందవలెనని బోధించు వాక్యము ఒక సంఘమునకు వ్రాయుబడినది. Iకొరింధి 10:20, ఎవరు ప్రభు రాత్రి భోజనమునందు పాలు పొందవలెనో, చక్కగా బోధించుచున్నది. మనము మొదటి పాఠములో నేర్చుకొన్న విధముగా ఈ భూమి మీద రెండు ఆత్మీయ కుటుంబములున్నవి, ఒకటి దేవునికి చెందినది, రెండవది సాతాను (అపవాది) కు చెందినది. నశించిన ప్రజలు అనగా క్రీస్తునందు విశ్వాసము లేనివారు ఈ ప్రభువు బల్ల అనగా ప్రభు రాత్రి భోజనములో పాలు పొందుటకు అర్హులు కాదు; ఎందుకనగా వారు సాతాను సంతానము. Iకొరింధి 11:20-34 చాలా స్పష్ఠముగా ఎవరు ఏవిధముగా ఈ ప్రభువు బల్లలో పాలు పొందవలెనో తెలియజేయుచున్నది. అంతే కాక, 20వ వచనములో విశ్వాసము లేని వారు పాలు పొందరాదని మరియొక సారి తెలియజేయుచున్నది.

32వ వచనములో, విశ్వాసి తాను ఒప్పుకొనని పాపమున్నదేమో పరీక్షించుకొనవలెను. ఇది ప్రభువును ఆయన బల్ల దగ్గర కలువకముందే జరుగవలెను. అట్లు కాక పోయినచో దేవుని శిక్షను అనుభవింపవలసి వచ్చునని హెబ్రి 12:5-11 లో తెలియజేయుచున్నది.

మనలో చాలామంది మన ప్రియులను పోగొట్టు కొన్నాము. వారి మరణ దినము వచ్చినపుడు మనవారి జ్ఞాపకములు దు:ఖకరముగా వుండును. కాని ఎవరైన ఈ పరిస్థితిని చులకనగా చూచినచో మనకు అది బాధకరముగా నుండును.

అదే విధముగా, దేవుడు కూడా తన కుమారుని మరణ విషయము చూచుచున్నాడు. తన కుమారుడు మరణమును జయించి పునరుత్థానుడై, తన కుడి పార్శ్వమున ఆసీనుడై ఉన్నప్పటికి, తన కుమారుడు కల్వరిలో అనుభవించిన కౄర హింసను, శ్రమలను, అవమానమును ఎన్నటికిని మరచిపోడు.

## IV

ప్రభు రాత్రి భోజనము చాలా ప్రాముఖ్యమైనది కనుక, ఎన్ని సార్లు దీనిని ఆచరింపవలెను?

Iకొరింధి 11:2-26 లో దేవుడు ఎన్ని సార్లు మనము దీనిని ఆచరింపవలెనని బోధించుచున్నాడు. 25వ వచనములో 'దీనిలోనిది త్రాగునప్పుడెల్ల' మరియు 26వ వచనములో 'ఈ రొట్టెను తిని, ఈ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల' అని చెప్పబడినది. ఎన్నిసార్లు, ఎప్పుడు ఈ ప్రభు రాత్రి భోజనమును ఆచరింపవలెనో, సంఘపెద్దలు నిర్ణయింపవలెనని వాక్యము సూచించుచున్నది. అపొస్తలుల కార్యములు 20:7వ వచనము, శిష్యులు వారము మొదటి దినమున రొట్టె విరుచుటకు చేరియున్నారని

వ్రాయబడినది. ఇతర వచనములేవి కూడా ఈ ప్రభువు బల్లను ఎప్పుడు, ఏవిధముగా ఆచరింపవలెనో చెప్పలేదు.

## V

ఏ విధముగా ప్రభువు బల్లను ఆచరింపవలెను.

ఏవిధముగా ప్రభువు బల్ల (ప్రభు రాత్రి భోజనము) ను ఆచరింపవలెనో స్పష్టమైన సూచనలు ఇవ్వబడలేదు. పులియని రొట్టెను ఉపయోగించవలెను. ఇది పాత నిబంధనలోని 'పస్కా పండుగ' లో ఉపయోగించబడినది. ప్రభువు బల్ల కూడా 'పస్కా పండుగ'ను సూచించుచున్నది, దానిని మత్తయి 26:17 మరియు లూకా 22 లో చెప్పినారు. ఈ ప్రభువు బల్లలో పాలు పొందవలెనన్న ఆశ కలిగిన విశ్వాసులందరిని అనుమతింపవలెను. దేవుడు అన్నిటిని మర్యాదగాను, క్రమముగాను జరుగవలెనని కోరుచున్నాడు. (Iకొరింధి 14:40)

## VI

ఏ మర్యాదతో ఈ ప్రభువు బల్లను సమీపించవలెను?

a) భయముతోను, వణకుతోను సమీపించవలెను. ఈ కార్యక్రమమును చులకనగా పాటించుచున్న కొరింధి సంఘమును పౌలు భక్తుడు వారిని గద్దించుచున్నాడు. Iకొరింధి 11:17-34. వారు దీనిని యేసుక్రీస్తు మరణమును జ్ఞాపకము చేసికొనవలెనని కాక, తమ ఆకలి దప్పులను తీర్చుకొనుటకు ఉద్దేశించిన విందుగా మార్చిరి. ఇది పరిశుద్ధమైన సమయము గనుక పరిశుద్ధమైన హృదయముతో సమీపించవలెను.

b) ఆశతో సమీపించవలెను.
యేసుక్రీస్తు ప్రభువు తన శిష్యులతో పస్కాను ఆచరింపవలెనని ఆశపడినాడు లూకా 22:15. ప్రభువు బల్లను చాలా గౌరవ మర్యాదలతో సమీపించవలెను, అయితే ప్రభువు తన కొరకు ఏమి చేసినాడో మరల కృతజ్ఞతతో జ్ఞాపకము చేసికొనుటకు ప్రభువు బల్ల సమయములో ఆతుర పడవలెను.

c) పవిత్రమైన హృదయముతో సమీపింపవలెను.
మనలను మనమే పరీక్షించుకొని, మనకు మనమే తీర్పు తీర్చుకొనవలెనని బైబిలు ఆదేశించుచున్నది. Iకొరింధి 11:28-31 ఈ పనిని ప్రభువు బల్లను సమీపించునపుడు చేయవలయును. ఈ పరీక్ష, ఈ తీర్పు మనము దేవునితో సత్సంబంధము కలిగియున్నామని రూఢిపరచుచున్నది. మరియు మనము

'అయోగ్యము' గా పాలు పొందకుండ మనలను కాపాడును. Iకొరింధి 11:27-29,30 వ వచనములలో ఈ కారణమునుబట్టి అనగా అయోగ్యముగా ప్రభువు బల్లలో పాలు పొందుటవలన 'అనేకులు బలహీనులును, రోగులునై యున్నారు. చాలా మంది నిద్రించుచున్నారు'. దేవుదు తన ఎదుట పవిత్రముగా ఉండనివారు, ప్రభువు బల్లలో పాలు పొందినచో వారిని శిక్షించును. పాపము వలన ప్రభువు తన ప్రాణమును మన రక్షణ కొరకు అర్పించవలసినదని జ్ఞాపకము చేసికొనవలెననియు మరియు పరిశుద్ధముగా ప్రభువు బల్లను సమీపించవలసినదని దేవుడు మనలను కోరుచున్నాడు.

ముఖ్యాంశములు

ప్రభు రాత్రి బోజనము పాఠము 17

పేరు..............................................................

1) ఏ మూడు కారణములను బట్టి ప్రభువు బల్ల ప్రాముఖ్యమైనది.
   అ.
   ఆ.
   ఇ.
2) మనము ప్రభువు రాత్రి భోజనము (ప్రభువు బల్ల) లో పాలు పొందునపుడు మనము నిజముగా యేసు యొక్క శరీరమును తినుచున్నామా? సత్యమా? అసత్యమా? వివరించుము.
   అ.
   ఆ.
   ఇ.
3) అందరు ప్రభు రాత్రి భోజనములో అందరు పాలు పొందవచ్చునా? వాక్యానుసారముగా ప్రభువు బల్లలో పాలు పొందకుండచేయు అంశములు ఏవి?
4) యోబు 17వ అధ్యాయమును మరియు కీర్తనలు 22 ను జాగ్రత్తగా పరిశీలించుము. ఒకే భావమునిచ్చు వచనములను వ్రాయుము.
5) యెషయా 53 జాగ్రత్తగా పరిశీలించుము. ప్రభువును శిలువ వేయుటకు ఎవరు కారణము?
6) ఎన్ని సార్లు ప్రభువు బల్లను ఆచరించవలెను. నీ సమాధానమును వాక్యానుసారముగా వివరించుము.
7) ప్రభువు బల్లను ఆచరించుటకు ఏదేని స్పష్ఠమైన సూత్రములున్నవా? అవును/కాదు (నీవు ఈ ప్రశ్నకు తప్పుగా సమాధానమిచ్చినచో, మరల ఈ పాఠమును చదువవలెను)
8) విశ్వాసము లేనివారికి ఇవ్వవలసిన హెచ్చరిక ఏమిటి?
9) ఏవిధముగా మనము ప్రభువు బల్లను సమీపించవలెను. నీ సమాధానమును బలపరచు వాక్యములను ఉదహరించుము.
   అ.
   ఆ.
   ఇ.
10) ఈ పాఠములోని కీలకమైన వాక్యములను వ్రాయుము.
11) ఈ పాఠము యొక్క ముఖ్య ఉద్దేశ్యమును క్లుప్తముగా వివరించుము.

కీలకమైన కంఠత వాక్యములు
యోహాను 6:63, Iకొరింధి 11:26, Iకొరింధి 11:28.

అవును/కాదు

1) ప్రభు రాత్రి భోజనము లేక ప్రభువు బల్లకు రక్షణను ఇవ్వగలిగిన దైవశక్తి కలదు.
2) విశ్వాసి కాక పోయినను ఒక మంచి వ్య క్తి ప్రభువు బల్లను సమీపించవచ్చును.
3) ప్రభువు బల్ల మీదనున్న పదార్ధములు ప్రభువు శరీరమునకు మరియు రక్తమునకు నిజముగా మార్చబడును.